క్లుప్తంగా

పాఠశాలకు క్రీడా సామగ్రి అందజేత


క్రీడా సామగ్రిని అందజేసిన పూర్వ విద్యార్థులు

ఆదోని అర్బన్: మండలంలోని పెద్దతుంబళం హైస్కూల్‌లో 2003 టెన్త్ బ్యాచ్‌కు చెందిన పూర్వపు విద్యార్థులు వీరేష్, అహ్మద్‌హుసేన్, దౌలత్‌బాషా, టి.ఈరన్న, రాజశేఖర్, అలీ, షాషావలి తదితరులు పాఠశాలకు రూ.20 వేలు విలువ చేసే క్రీడా సామగ్రిని బుధవారం అందజేశారు.

కొత్త బస్సులు ప్రారంభం

ఎమ్మిగనూరుటౌన్: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో డిపోకు వచ్చిన రెండు కొత్త బస్సులను బుధవారం ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు.

టీబీ బాధితులకు పౌష్టికాహారం పంపిణీ

ఆదోని టౌన్: ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం క్షయవ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లను పంపిణీ చేసినట్లు ఎంటీసీ డాక్టర్ షేక్‌బాను, ఎంపీహెచ్‌ఎస్ బాబురాజు తెలిపారు. మధు ఆసుపత్రి వారు పట్టణంలోని పేద క్షయవ్యాధి గ్రస్తులను దత్తత తీసుకుని వారికి నెలకు రూ.1000 విలువ గల పోషకాహారం అందించడం జరుగుతుందన్నారు.

సింగిల్ యూజ్ ప్లాసిక్ సీజ్


సీజ్ చేసిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్

ఆదోని టౌన్: ఆదోని పట్టణంలోని తానాజీరోడ్డులో ఉన్న మంగళ గూడ్స్ షాపు, బీఎస్‌ఆర్ ట్రాన్స్‌పోర్టు గోడౌన్‌లలో నిల్వ ఉన్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను సీజ్ చేసినట్లు మున్సిపల్ కమిషనర్ ఎం.కృష్ణ బుధవారం తెలిపారు. వాటి విలువ దాదాపు రూ.50 వేలు ఉంటుందన్నారు. దాడుల్లో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ అనుపమ, అధికారులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగించొద్దు

గోనెగండ్ల: గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగించరాదని సీఐ విజయ భాస్కర్ సూచించారు. మండల పరిధిలోని పుట్టపాశం గ్రామంలో బుధవారం సాయంత్రం ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చిన్న చిన్న సమస్యలు ఏమైనా ఉంటే పెద్దల సమక్షంలో సామరస్యంగా పరిష్కరించుకోవాలన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో నిరసన దీక్ష

ఆదోని రూరల్: పట్టణంలోని కల్లుబావిలోని శ్మశాన వాటికకు ప్రహరీగోడ, రోడ్డు, నీటి సౌకర్యం కల్పించి రేకుల షెడ్డు ఏర్పాటు చేయాలని సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం సచివాలయం వద్ద నిరసన దీక్ష చేపట్టారు. సీపీఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు గోపాల్, ముక్కన్న తదితరులు పాల్గొన్నారు.

గులాబీ రంగు పురుగుతో తగ్గిన పత్తి సాగు


కిసాన్‌మేళాను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

ఎమ్మిగనూరుటౌన్: గులాబీరంగు పురుగు ఉధృతి పెరగడంతోనే కర్నూలు జిల్లాలో పత్తి సాగు విస్తీర్ణం 7లక్షల హెక్టార్ల నుంచి 4 లక్షల హెక్టార్లకు పడిపోయిందని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ సహ సంచాలకులు డాక్టర్ ఎం.జాన్సన్ తెలిపారు. మండల పరిధిలోని బనవాసి కృషివిజ్ఞాన కేంద్రం(కేవీకే)లో బుధవారం నంద్యాల ప్రాంతీయ పరిశోధన సంస్థ, నాగపూర్ జాతీయ పరిశోధన సంస్థలు సంయుక్తంగా కిసాన్ మేళా నిర్వహించాయి. ఏడీఏలు మహమ్మద్ ఖాద్రీ, బాలవర్ధిరాజు, సాలురెడ్డి, శాస్త్ర వేత్తలునరసింహులు, ఎం.శివ రామకృష్ణ, అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

ఉగ్రదాడికి నిరసనగా ర్యాలీ

ఎమ్మిగనూరుటౌన్: జమ్ముకాశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ బుధవారం రాత్రి పట్టణంలో ఎస్‌డీపీఐ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. దాడిలో మృతి చెందిన వారికి నివాళులర్పించారు.

క్రమశిక్షణతో మంచి భవిష్యత్

ఎమ్మిగనూరుటౌన్: విద్యార్థినులు క్రమశిక్షణ అలవర్చుకుంటే మంచి భవిష్యత్ వుంటుందని ఎమ్మిగనూరు శక్తిటీం బృందం ఏఎస్‌ఐ నట్‌రాజ్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎంఎస్ బాలికల జెడ్పీ హైస్కూల్‌లో శక్తి యాప్, మహిళల రక్షణ తదితర అంశాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ఎవరైనా ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్ లాంటివాటికి పాల్పడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో శక్తిటీం కానిస్టేబుల్ నాగరాజు, డబ్ల్యూపీసీ కానిస్టేబుల్ నిర్మల పాల్గొన్నారు.












శ్రీవర్ష (582) మున్సిపల్ స్కూల్ | వైష్ణవి (588) | పుష్ప (580) | ఇందు(576) బీసీ గురుకులం, ఆరెకల్లు | కే. అనిత (557), ఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్ | ముంతాజ్ (551) కేజీబీవీ(మైనార్టీ) | జె.సరిత (570) కేజీబీవీ(జనరల్) | శ్రీబాలాజీ(575) ఎస్‌ఎంహెచ్ | గౌతమినంద (597) అక్షరశ్రీ | హర్షిత (596), కిడ్డీస్, ఆదోని


ప్రతిభ చాటిన విద్యార్థులతో కిడ్డీస్ పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్లు

‘పది’లో ప్రతిభ చాటిన విద్యార్థులు

- గురుకులాల్లో వందశాతం ఫలితాలు
- ఆదోని నియోజకవర్గంలో 53 శాతం ఉత్తీర్ణత

ఆదోని సెంట్రల్: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో గురుకుల విద్యార్థులు ప్రతిభ చాటారు. ఆరెకల్లులోని మహాత్మ జ్యోతిరావ్ పూలే బీసీ గురుకుల పాఠశాల వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. 76 మంది విద్యార్థినులు పరీక్షలు రాయగా అందరూ పాసయ్యారు. అందులో పి. వైష్ణవి అనే విద్యార్థిని 588, డి. రజియా 573, జి. ఇందు 576, పి. పుష్ప 580, వి. మేఘన 575 మార్కులను సాధించినట్లు విద్యాలయం ప్రిన్సిపాల్ యమునాదేవి తెలిపారు. ఆరెకల్లు అంబేడ్కర్ ఎస్సీ గురుకుల పాఠశాలలో 76 మంది పరీక్షలను రాయగా 69 మంది విద్యార్థినులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ పద్మావతి తెలిపారు. 91 శాతం ఉత్తీర్ణతను సాధించారన్నారు. అందులో కే. అనిత అనే విద్యార్థిని 557/600 మార్కులను సాధించిందన్నారు.

ఆదోని నియోజకవర్గంలో 53 శాతం ఉత్తీర్ణత

ఆదోని నియోజకవర్గంలోని ప్రభుత్వ, పురపాలక, ఎయిడెడ్ పాఠశాలలు 22 ఉన్నాయి. ఆయా పాఠశాలలకు చెందిన విద్యార్థులు 2415 మంది పదో తరగతి పరీక్షలు రాశారు. బుధవారం విడుదల చేసిన పరీక్ష ఫలితాల్లో 1,290 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 53 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు విద్యాధికారులు తెలిపారు.

➤ పట్టణంలోని పురపాలక ఉన్నత పాఠశాలలో 307 మంది విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలను రాయగా అందులో 153 మంది ఉత్తీర్ణత సాధించినట్లు హెచ్‌ఎం మల్లికార్జున తెలిపారు. అందులో సాకరే శ్రీవర్ష 582 మార్కులను సాధించిందన్నారు. పాఠశాలలో 500 పైన మార్కులను సాధించిన వారు 13 మంది ఉన్నారని తెలిపారు.

➤ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 256 మంది విద్యార్థినులు పరీక్షలను రాయగా 134 మంది ఉత్తీర్ణులై 52 శాతం సాధించినట్లు పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం నాగిరెడ్డి తెలిపారు. జి. పావని 571, ఎం.శ్రీజ 569 సాధించారు.

➤ నెహ్రూమెమోరియల్ ఉన్నత పాఠశాలలో 375 మంది పరీక్షలు రాయగా 164 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఎం. బాలాజీ 575 మార్కులను సాధించానట్లు పాఠశాల హెచ్‌ఎం అలీమ్ సిద్దిఖీ తెలిపారు.

➤ ఆర్‌ఆర్ లేబర్ కాలనీలోని పురపాలక ఉన్నత పాఠశాలలో 163 మంది పరీక్షలు రాయగా 104 మంది పాస్ కాగా, 64 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు హెచ్‌ఎం రమేష్ నాయుడు తెలిపారు. రాఘవేంద్ర 560, అక్షయ 558, కె.దేవి 556 మార్కులను సాధించారు.

➤ జనరల్ కేజీబీవీ విద్యాలయంలో 36 మంది పరీక్షలను రాయగా 29 మంది ఉత్తీర్ణత సాధించి 81 శాతం ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ శాంతి తెలిపారు. జె.సరిత 570 , కె. నందిని 560, కె.శిరీష 551 మార్కులను సాధించారు. మరో ఐదుగురు 500లు పైన మార్కులు సాధించారు.

➤ మైనార్టీ కేజీబీవీలో 36 మంది పరీక్షలు రాయగా33 మంది ఉత్తీర్ణులై 91 శాతం ఫలితాలు సాధించినట్లు విద్యాలయం ప్రిన్సిపాల్ అంజలి దేవి తెలిపారు. డి. ముంతాజ్ బేగం 551, కె.నస్రిన్ 546 మార్కులను సాధించి తమ ప్రతిభను చాటినట్లు వారు తెలిపారు.

➤ మండలంలోని పెద్దహరివాణం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 128 మంది విద్యార్థులు పరీక్షలను రాయగా 69 మంది ఉత్తీర్ణత సాధించారు. 54 శాతం ఉత్తీర్ణత సాధించగా, అందులో బి. పి. మౌనిక 564/600 మార్కులను సాధించింది.

➤ పెద్ద తుంబళం ఉన్నత పాఠశాలలో 148 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 71 మంది ఉత్తీర్ణత సాధించారు. 48 శాతం ఉత్తీర్ణత సాధించగా సోయల్ అనే విద్యార్థిని 564/600 మార్కులను సాధించాడు.

➤ కిడ్డీస్ పాఠశాలలో దేవనకొండ సలీమా 597, కె. హర్షిత 596 మార్కులను సాధించి తన ప్రతిభను చాటారు. 24 మంది విద్యార్థుల్లో అందరు 590పైనే మార్కులను సాధించినట్లు పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్లు కేశవ నారాయణ రెడ్డి, చెన్నప రెడ్డి తెలిపారు.

➤ అక్షరశ్రీ పాఠశాలలో భరణి అనే విద్యార్థిని, కె. గౌతమీ నంద 597/600 మార్కులను సాధించి తన ప్రతిభను చాటినట్లు పాఠశాల డైరెక్టరు మేఘనాథరెడ్డి తెలిపారు. అలాగే దిశగౌడు 596, సంజన్న 595, మనస్విని 593 మార్కులను మరో ఏడు మంది 590 పైన మార్కులను సాధించి తమ ప్రతిభను చాటినట్లు వారు తెలిపారు.

➤ మిల్టన్ పాఠశాలలో హర్షవర్ధన్ 592, కె. మధు 588, ఇ. జాహ్నవి 581 మార్కులను సాధించి తమ ప్రతిభను చాటినట్లు పాఠశాల కరస్పాండెంట్ రమేష్ బాబు తెలిపారు.


ప్రతిభ చాటిన విద్యార్థులతో ఆర్‌ఆర్ లేబర్ కాలనీ పురపాలక ఉపాధ్యాయులు

పెద్దకడబూరులో..


పార్వతమ్మ(568)


కురువ కృష్ణ (546)

పెద్దకడబూరు : మండలంలోని ఆదర్శ పాఠశాలలో 84 మంది పదోతరగతి పరీక్షలు రాయగా 88శాతంతో 74మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. వారిలో పార్వతమ్మ 568 మార్కులు సాధించింది. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 80 మందికి 35 మంది ఉత్తీర్ణత చెంది 44 శాతం సాధించారు. వారిలో 546 మార్కులను కొత్తిలి కురువ కృష్ణ సాధిచాడు. కేజీబీవీ పాఠశాలలో 41విద్యార్థులు గానూ 93శాతంతో 38 మంది పాస్‌కాగా అందులో సలీమా బీ 511మార్కులు తెచ్చుకుంది. హెచ్‌మురవణి ఉన్నత పాఠశాలలో 59మందికి 26మంది (44శాతం) ఉత్తీర్ణత పొందగా కే. ఇందు 494మార్కులు సాధించింది. గవిగట్టు ఉన్నత పాఠశాలలో 18 మందికి గాను ఆరుగురు (33శాతం) పాస్‌కాగా మల్లేశ్వరి 415మార్కులు తెచ్చుకుంది. చిన్నతుంబళం ఉన్నత పాఠశాలలో 52మందికి గాను 9 మంది (17శాతం) పాస్‌కాగా వి.వీరాంజిని 506మార్కులు సాధించాడు. కంబలదిన్ని ఉన్నత పాఠశాలలో 36 మందికి గానూ 47.20 శాతంతో 17మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా కే.జ్యోతి 512మార్కులు తెచ్చుకుంది. కల్లుకుంట ఉన్నత పాఠశాలలో 35 మందిలో 16మంది (46శాతం) ఉత్తీర్ణత పొందగా విజయకుమార్ 483 మార్కులు పొందాడు.

మంత్రాలయంలో 49.5 శాతం ఉత్తీర్ణత


సంజన, (586) శ్రీ వైష్ణవి స్కూలు

మంత్రాలయం : పదో తరగతి ఫలితాల్లో మంత్రాలయం మండలంలో 49.5 ఉత్తీర్ణత సాధించారు. మండలంలో ప్రైవేటు పాఠశాలల హవా కొనసాగింది. ఈ ఏడాది మండల కేంద్రంలోని శ్రీ వైష్ణవి ఇంగ్లిష్ మీడియం విద్యార్థిని సంజన (586) మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. మండలంలోని రచ్చుమర్రి ఏపీ మోడల్ స్కూలు విద్యార్థిని గీతాంజలి (544), చిలకలడోణ కస్తూర్బా విద్యార్థిని పూజిత (532), మంత్రాలయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని భానుమతి (531), తుంగభద్ర జెడ్పీ హైస్కూలు విద్యార్థి జస్వంత్ (523), మాధవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని హర్షితారెడ్డి (523), ప్రభుత్వ ఎయిడెట్ పాఠశాల విద్యానగర్ విద్యార్థిని త్రివేణి (524) మార్కులు సాధించారు.

కౌతాళంలో 42శాతం





మహమ్మద్ యాసీన్ (566) బదినేహాల్ | శివప్రసాద్ (564), ప్రతిభ, కౌతాళం | రక్షిత (558) కస్తూర్బా, కౌతాళం

కౌతాళం : పదవ తరగతి పబ్లిక్ ఫలితాల్లో కౌతాళంలో మండలంలో 42శాతం సాధించగా మండల పరిధిలోని బదినేహాల్ జెడ్పీ పాఠశాల విద్యార్థి మహమ్మద్ యాసీన్ 566, కౌతళంలోని ప్రతిభ హైస్కూల్ విద్యార్థి శివప్రసాద్ 564 సాధించారు. మండల పరిధిలోని నదిచాగి జడ్పీ పాఠశాలలో 80శాతం ఉత్తీర్ణత సాధించగా.. పింజారి ఖాదర్‌బీ 549 మార్కులు సాధించింది. మండలం మొత్తంలో 918మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 387మంది ఉత్తీర్ణతను సాధించారు. కౌతాళం జెడ్పీ పాఠశాలలో 180మంది పరీక్షలు రాయగా 60మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 33.33శాతం ఉత్తీర్ణత సాధించారు. నేసే మనికంఠ 522 మార్కులు సాధించాడు. హాల్విలో 122 మంది పరీక్షలు రాయగా 37.70మంది ఉత్తీర్ణులయ్యారు. ఈ పాఠశాలలో అంకిత 521మార్కులు సాధించింది. కస్తూర్బా పాఠశాలలో 36 మందికి గాను 29 మంది ఉత్తీర్ణత సాధించగా రక్షిత్ 558, ఇందు 532 మార్కులు సాధించారు. ప్రతిభ హైస్కూల్‌లో 39మందికి గాను 29మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా.. శ్రీనివాసులు 557, సునైనా 546, విద్యశ్రీ 544మార్కులు సాధించారని కరస్పాండెంట్ దూద్‌బాషా తెలిపారు. రౌదూరు పాఠశాలలో 61శాతం ఉత్తీర్ణత సాధించగా విశాలాక్షి 537మార్కులు తెచ్చుకుంది. ఉప్పరహాల్‌లో 48శాతం, చాకలి భరత్‌కుమార్ 510మార్కులు, చూడి పాఠశాలలో శ్రావణి 502 మార్కులు సాధించారు. ఎరిగేరి పాఠశాలలో 39శాతం ఉత్తీర్ణత సాధించగా వినోద్ 534 మార్కులు తెచ్చుకున్నారు.

పదిలో కోసిగి విద్యార్థుల ప్రతిభ


కోసిగి జెడ్పీ హైస్కూల్ షేక్ అఫ్రీన్ (555)కు స్వీట్ తినిపిస్తున్న తండ్రి షబ్బీర్


చిన్మయి శ్రీ 549, కోసిగి

కోసిగి: మండలంలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో విద్యార్థులు ఉత్తమ మార్కులతో ప్రతిభ కనబరిచినట్లు ఎంఈఓలు మెయినుద్దీన్, శోభారాణి తెలిపారు. మండలంలో 13 ప్రభుత్వ పాఠశాలలు, ఒక ప్రవేట్ స్కూల్ ఉందన్నారు. ఇందులో మండలంలో 837 మంది పరీక్షలు రాయగా 468 మంది ఉత్తీర్ణులు కాగా 56.03శాతం ఉత్తీర్ణత వచ్చినట్లు చెప్పారు. దుద్ది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో షేక్ అఫ్రీన్ 555 మార్కులు సాధించగా.. హెచ్‌ఎం రాముడు , పాఠశాల ఉపాధ్యాయుల సమక్షంలో ఆ విద్యార్థిని తండ్రి షబ్బీర్‌తో పాటు స్వీట్స్ తినిపించి అభినందనలు తెలిపారు. షబ్బీర్ హమాలి కాగా.. తల్లి కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అదేవిధంగా బాలికల పాఠశాలలో ఎం.చిన్మయి శ్రీ 549 , ఏపీ మోడల్ స్కూల్ పి. వినయ్ కుమార్ 546, బాలుర హౌస్కూల్‌లో యు.తేజ 543, కందుకూరు స్కూలు బి. రాఘవేంద్ర 540, వందగల్లు స్కూల్ కె. రాజశేఖర్ 525, డి.బెళగల్ స్కూల్ సి.మహేశమ్మ 510, కేజీబీవి స్కూల్ ధనలక్ష్మీ 499 , జంపాపురం స్కూల్ నుంచి జి. హేమలత 498 మార్కులు సాధించారన్నారు. చిన్నభూంపల్లి పాఠశాలల బి.అమృత 498, ఆర్లబండ స్కూల్ కె. కార్తిక్ 454 , సాతనూరు స్కూల్ ఇ. ఐశ్వర్య 445, పల్లెపాడు నుంచి టి. వికాష్ రాజ్ 430 మార్కులు పొందారు. మౌంట్ కార్మెల్ స్కూల్ నుంచి కె. వెంకటేష్ 570 , సాయి జస్వంత్ కుమార్ 559 , ఎస్. అనుజ్ఞ 552 మార్కులు సాధించారు.


కనకవీడులో విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న దృశ్యం













వివేకానంద(563) జెడ్పీ హైస్కూల్ | ఎం. సోహెల్ సిద్దిక్ (597) నారాయణ హైస్కూల్ | రితికశ్రీ(573) గుడేకల్, జెడ్పీ హైస్కూల్ | అహమ్మద్‌సాదిక్ (565) ఏపీ మోడల్ స్కూల్, కదివెళ్ల | కే. సేవంత్ ఆచారి (578), ముగతి | మహేష్‌కుమార్ (565), నందవరం | ధరణి శ్రీ (562) ముగతి మోడల్ స్కూల్ | జె. ప్రగతి (573) | వై. స్నేహ (568) | వి. నందిని (563) | సి. మధు (555)

ఎమ్మిగనూరులో 66.38 శాతం ఉత్తీర్ణత

ఎమ్మిగనూరుటౌన్: ఎమ్మిగనూరు పట్టణంతో పాటు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఉన్నత పాఠశాలల్లో ఈ విద్యాసంవత్సరం ఉత్తీర్ణతా శాతం గతేడాది కంటే ఒక శాతం తగ్గింది. గతేడాది ఉత్తీర్ణత శాతం 67.30శాతం రాగా ఈ ఏడాది 66.39శాతం వచ్చింది. 30 ప్రభుత్వ, ప్రైవేట్ ఉన్నత పాఠశాలలకు చెందిన 2,505 మంది విద్యార్థులు ఈ ఏడాది పరీక్షలకు హాజరుకాగా వారిలో 1,663 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని ఎంఈఓ 2 మధుసూదన్‌రాజు తెలిపారు. స్థానిక వీవర్స్ కాలనీ హైస్కూల్‌కు చెందిన ప్రేమ్ గణేష్ 588 మార్కులు సాధించాడు. ఈ పాఠశాలలో 158 మంది విద్యార్థులకు గాను 79 మంది ఉత్తీర్ణులయ్యారు. ఎంఎస్ జెడ్పీ బాలికల హైస్కూల్‌లో 62.85శాతం ఉత్తీర్ణత నమోదు కాగా కోట శివ జ్యోతి 574 మార్కులు సాధించింది. ప్రభుత్వ బాలుర హైస్కూల్‌లో 51శాతం ఉత్తీర్ణత రాగా వారిలో 579 మార్కులతో శ్రీకాంత్ పాఠశాల టాపర్‌గా నిలిచాడు. సోగనూర్ రోడ్ జెడ్పీ హైస్కులోలో 47.67 శాతం ఉత్తీర్ణత నమోదుకాగా వివేకానంద 563 మార్కులు సాధించాడు. ఎస్ఎన్ఎస్ హైస్కులో 41శాతం, ఎంఎస్‌నగర్ జెడ్పీ హైస్కూల్‌లో 50శాతం, కేజీబీవీలో 94.12శాతం ఉత్తీర్ణత శాతం నమోదుకాగా వారిలో విజయలక్ష్మి 543 మార్కులు సాధించింది. అదేవిధంగా గుడికల్ హైస్కూల్‌లో 58శాతం, దైవందిన్నె హైస్కులో 51.03శాతం, కడివెళ్ల హైస్కూల్‌లో 36శాతం, ఎర్రకోట హైస్కూల్‌లో 57శాతం, కొటేకల్‌లో 46శాతం, పార్లపల్లెలో 40శాతం, బనవాసి ఏపీఆర్‌ఎస్‌లో 100శాతం, కడివెళ్ల ఏపీమోడల్ స్కూల్‌లో 69శాతం ఉత్తీర్ణతను సాధించారు.

ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల ప్రతిభ

స్థానిక నారాయణ పాఠశాలలో చదువుతున్న మహమ్మద్ సోహెల్ సిద్దిఖ్ 597 మార్కులు సాధించగా.. పాఠశాలలో 96.09శాతం ఉత్తీర్ణత శాతం వచ్చింది. గుడ్‌వేస్ పాఠశాలతో పాటు గుడ్‌షెప్పర్డ్ స్కూల్‌లో వంద శాతం ఉత్తీర్ణులయ్యారు. భాష్యం ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో 99శాతం ఉత్తీర్ణత శాతం వచ్చింది. శారద కమిటీ స్కూల్‌లో 92.31శాతం, నలందలో 85.71శాతం, కస్తూరీ హైస్కూల్‌లో 89.83శాతం, సరస్వతీ విద్యామందిర్‌లో 93.33శాతం, వేణు విద్యాలయంలో 68.75శాతం, విజ్ఞాన్‌లో 91.30శాతం, ప్రియదర్శినిలో 37.50శాతం, శ్రీచైతన్యలో 89.40శాతం, మాచాని సోమప్ప ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో 98శాతం ఉత్తీర్ణులైయ్యారు.

ఎమ్మిగనూరురూరల్: మండల పరిధిలోని గుడేకల్, ఎర్రకోట, కోటేకల్, దైవందిన్నె, కదివెళ్ల, కడివెళ్ల ఏపీ మోడల్ స్కూల్స్ ఉన్నాయి. గుడేకల్‌లో 124 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 73 మంది ఉత్తీర్ణత సాధించారు. స్కూల్‌లో మాదిగుండు రితికశ్రీ (571) మార్కులు సాధించింది. ఎర్రకోట జెడ్పీ స్కూల్‌లో 90 మందికి గాను 51 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా కె. ధరణి(520) , ఈ. అనూష(553)మార్కులు సాధించారు. కోటేకల్ జెడ్పీ పాఠశాలలో 76 మందికి గాను 13 మంది ఉత్తీర్ణత సాధించగా ఎం.సుమలత (491) మార్కులు సాధించింది. దైవందిన్నె జెడ్పీ స్కూల్‌లో 145 మందికి గాను 71 మంది ఉత్తీర్ణత సాధించగా కె. ధర్మతేజ(550) మార్కులు సాధించాడు. కడివెళ్ల జెడ్పీ స్కూల్‌లో 47 మందికి గాను 17 మంది ఉత్తీర్ణత సాధించగా షేక్షావలి(460) మార్కులు సాధించాడు. అలాగే కడివెళ్ల ఏపీ మోడల్ స్కూల్‌లో 67 మందికి గాను 46 మంది ఉత్తీర్ణత సాధించారు. మోడల స్కూల్‌లో మమ్మహద్‌సాదిక్ (565) నిఖిల్ కుమార్ (547) మార్కులు సాధించారు. అలాగే పట్టణంలోని భాష్యం ఇంగ్లిష్ మీడియం హైస్కూల్లో ఎస్.సాహితి 594 మార్కులు, తనుశ్రీ 589, నరేంద్ర 586, ఆఫ్రీన్ 585, జాహ్నవి 585, ఉషశ్రీ 585, ప్రీతి 584, కీర్తిరెడ్డి 584, యశ్వంత్ సాయి 581, నందీశ్వర 581 మార్కులు సాధించారని తెలిపారు. అలాగే 580 మార్కులకు పైగా 9 మంది, 570 మార్కులకు పైగా 20 మంది, 550 మందికి పైగా 50 మంది మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ మాచాని కవిత తెలిపారు.

నందవరంలో ఉత్తమ ఫలితాలు

నందవరం : పదవ తరగతి పబ్లిక్ పరీక్షలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ముగతి మోడల్ స్కూల్‌కు చెందిన కే. సేవంత్ ఆచారి 578, నందవరం జెడ్పీ పాఠశాలకు చెందిన జి. మహేష్‌కుమార్ 565, అజయ్‌కుమార్ 535, కే. శివ 527 సాధించగా.. హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినందించారు. ముగతి మోడల్ స్కూల్‌కు చెందిన ధరణి శ్రీ 562, నాగలదిన్నె హైస్కూల్‌కు చెందిన మేకల చరిత 557 మార్కులు సాధించారు. అలాగే కేజీబీవీ విద్యాలయంలో అమృత 530, కనకవీడు జెడ్పీ స్కూల్‌లో షేక్షావలి 529, రాణి(501)లను హెచ్‌ఎం గౌరమ్మ ఆధ్వర్యంలో గణిత ఉపాధ్యాయుడు నాగేంద్రకుమార్ విద్యార్థులను సన్మానించి, రూ.2 వేలు నగదు బహుమతులను అందజేశారు. ఇబ్రహీంపురం జెడ్పీ పాఠశాల సి. కల్యాణి 513 సాధించారు. కేజీబీవీ విద్యాలయంలో 35 మంది గానూ 30 మంది ఉత్తీర్ణత సాధించారని, మండలంలో ఏడు ప్రభుత్వ పాఠశాలలో 557 మంది పబ్లిక్ పరీక్షలు రాయగా 265 మంది ఉత్తీర్ణత సాధించారని, మండలం మొత్తం 47.58 శాతం ఉత్తీర్ణత శాతం ఉందని ఎంఈఓ రఘునాథ్ తెలిపారు.

గోనెగండ్లలో 55 శాతం ఉత్తీర్ణత

గోనెగండ్ల : పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 55 శాతం ఉత్తీర్ణులయ్యారు. మండలంలో 10 పాఠశాలల్లో 619 మంది విద్యార్థులు పది పరీక్షలకు హాజరు కాగా వీరిలో 293 మంది ఉత్తీర్ణులయ్యారు. గతేడాది 57 శాతం రాగా ఈ సంవత్సరం 55 శాతం వచ్చినట్లు ఎంఈఓలు రామాంజినేయులు, నీలకంఠ తెలిపారు. కులుమాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ప్రగతి 573 , కేజీబీవీ పాఠశాల విద్యార్థిని వై. స్నేహ 568, గోనెగండ్ల హైస్కూల్ విద్యార్థిని వి. నందిని 563 మార్కులు సాధించారు. కులుమాల హైస్కూల్ విద్యార్థులు సి. మధు 555, ఎస్. రిజ్వాన 548 మార్కులు పొందారు. ఏపీ మోడల్ స్కూల్ టి. ప్రవీణ్ 549 మార్కులు, గోనెగండ్ల హైస్కూల్ కె. చైత్ర 548, ఎం. ఫయాజ్ 540, కె. ధరణి 522 మార్కులు సాధించారు.


ప్రేమ్‌గణేష్(588) కు స్వీట్ తినిపిస్తున్న ఎమ్మిగనూరు వీవర్స్ కాలనీ హైస్కూల్ హెచ్‌ఎం నాగభూషణరెడ్డి


కె.శ్రీకాంత్(579)తో ఎమ్మిగనూరు ప్రభుత్వ బాలుర హైస్కూల్ హెచ్‌ఎం చిత్రలేఖ, ఉపాధ్యాయులు

తాగునీటి సమస్య లేకుండా చూడండి

కోసిగి: వేసవిని దృష్టిలో ఉంచుకుని మండలంలో ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ ఈరన్న ఆదేశించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మేజర్ పంచాయతీ కోసిగిలో తాగునీటి సమస్య తీవ్రమైందని, 3వ వార్డులో ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి సొంతనిధులతో ఏర్పాటు చేసిన రెండు తాగునీటి బోర్లను ఉపయోగించుకోకుండా ఉప్పునీటిని ఎందుకు సరఫరా చేస్తున్నారని ఎంపీపీ ప్రశ్నించారు. గ్రామంలో పర్యవేక్షణ చేసి మంచి నీటిని సరఫరా చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ తిమ్మరాజు, పంచాయతీ ఈఓ తిరుమలేశ్వర రెడ్డిలకు సూచించారు. అలాగే స్వచ్ఛ భారత్ కింద చెత్త బుట్టలు మంజూరైన కోసిగిలో ఎందుకు పంపిణీ చేయలేదని ఈఓపీఆర్డీ హారూన్ రషీద్‌ను, ఈఓ తిరుమలేశ్వర రెడ్డిని సభ్యులు నిలదీశారు. ఎంఈఓ శోభారాణి, పంచాయతీ రాజ్ ఏఈ సయ్యద్ అబ్దుల్ మాలిక్, ఇన్‌చార్జ్ ఏపీఓ ఖాలిక్, ఏఓ రాజు, ఆర్ఐ తిక్కస్వామి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి ఆర్థిక సాయం


విద్యార్థినికి నగదు అందిస్తున్న వెల్ఫేర్ సొసైటీ సభ్యులు

ఆదోని సెంట్రల్: ఇంటర్మీడియెట్‌లో మంచి మార్కులను సాధించి ఉన్నత చదువులు చదువుకోవడనాకి ఇబ్బందులు పడుతున్న అఖిల అనే విద్యార్థినికి మాజీ ఎమ్మెల్యే వై. సాయి ప్రసాద్ రెడ్డి అభిమాని సహాయం చేసేందుకు ముందుకు వచ్చాడు. బుధవారం ఆ అజ్ఞాత వ్యక్తి ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, బీఆర్ అంబేడ్కర్ జగ్జీవన్ రావ్ వెల్ఫేర్ సొసైటీ సభ్యుడు నవీన్ విద్యార్థిని అఖిలకు రూ. 10,000లు అందించారు. వారు మాట్లాడుతూ మండల పరిధిలోని బైచిగేరి గ్రామానికి చెందిన అఖిల ఇంటర్మీడియెట్ ఎంపీసీలో 953/1000 మార్కులను సాధించిందన్నారు. చిన్న తనంలోనే తండ్రి మరణించడంతో తల్లి గ్రామమైన బైచిగేరి గ్రామంలో అవ్వతాతలతో ఉంటూ తన చదువును కొనసాగించిందని తెలిపారు.

న్యాయవాది కుటుంబానికి చేయూత

ఎమ్మిగనూరుటౌన్: స్థానిక కోర్ట్ బార్ అసోసియేషన్ సభ్యుడు, న్యాయవాది అనందరాజు మృతి చెందాడు. బుధవారం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రషీద్ ఆయన భౌతిక కాయానికి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు రూ.10వేల ఆర్థిక సహాయం అందించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

26న శనిదోష పరిహార పూజలు

ఆదోని అర్బన్: శనిత్రయోదశి సందర్భంగా ఈనెల 26న శనివారం మంగరాయ ఆంజనేయస్వామి సన్నిధిలో శనిదోష పరిహార పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ మేనేజర్ కొప్రేష్‌ఆచార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం మంగరాయ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని చెప్పారు. సాయంత్రం శనీశ్వరమూర్తికి తైలాభిషేకం, శాంతి హోమం నిర్వహిస్తామన్నారు. ఈ ఏడాది అర్ధాష్టమ, అష్టమ, ఏలినాటి శనిదోషాలతో బాధలు, కష్టాలు, అనారోగ్యం తదితర సమస్యలతో బాధపడుతున్న మేష, మీన, కుంభ, ధనస్సు, వృశ్చిక, సింహ, కన్య రాశుల వారికి శనిదోష పరిహార పూజలు చేస్తామని చెప్పారు. పరిహార పూజలు చేయించుకోవాలనుకున్న వారు 9110731103 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

బ్రాహ్మణ విద్యార్థులను అవమానించడం తగదు

ఆదోని అర్బన్: కర్ణాటకలో సెట్ పరీక్ష రాసేందుకు వెళ్లిన బ్రాహ్మణ విద్యార్థులను అవమానించడం తగదని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణసేవా సంఘం సమాఖ్య పురోహిత విభాగం సభ్యులు కసేకల్ మధుసూదన రావు, శివకుమార్‌శర్మ, కిరణ్‌కుమార్‌శర్మ అన్నారు. బుధవారం పట్టణంలోని శారదా శంకరమఠంలో వారు విలేకరులతో మాట్లాడుతూ కర్ణాటకలో సెట్ పరీక్షల కోసం వెళ్లిన విద్యార్థుల యజ్ఞోపవీతాలను తొలగించి, డస్ట్ బిన్‌లో వేయమని చెప్పడం దారుణమన్నారు. పవిత్రమైన యజ్ఞోపవీతాన్ని అవమానించిన ప్రభుత్వ విధానాన్ని ఖండిస్తున్నామన్నారు. పరీక్ష రాయలేకపోయిన విద్యార్థులకు తిరిగి అవకాశం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

తాళి, మెట్టెలు అందజేసిన మాజీ ఎమ్మెల్యే


హరిజన దేవపుత్రకు కాలిమెట్టెలు, తాళిబొట్టు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

ఆదోని రూరల్: మండలంలోని కపటి గ్రామానికి చెందిన హరిజన దేవపుత్ర కుమారుడు నవీన్ వివాహానికి తనవంతు సాయంగా మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి తాళిబొట్టు, కాలి మెట్టెలను దేవపుత్రకు అందజేశారు. బుధవారం స్థానిక స్వగృహంలో మాజీ ఎమ్మెల్యే వారికి వీటిని అందజేసి ఆశీర్వదించారు. పేదింటి పిల్లల వివాహాలకు తమవంతుగా తాళిబొట్టు, కాలి మెట్టెలను అందజేస్తున్నట్లు చెప్పారు. తమ పెద్దల నుంచి ఈ ఆచారం ఉందని మాజీ ఎమ్మెల్యే చెప్పారు.

బెల్లం ఊట ధ్వంసం

ఆదోని రూరల్: మండలంలోని గువ్వమ్మ సందు కొండల్లో నాటుసారా స్థావరంపై బుధవారం దాడులు చేసి 370 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి, 15 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ ఎస్.కె.జె.సైదుల్ తెలిపారు. దాడుల్లో ఆదోని పట్టణంలోని వాల్మీకినగర్‌కు చెందిన బోయ వెంకటేష్‌ను అరెస్టు చేయగా, బుడ్డ తిమ్మప్ప పారిపోయాడన్నారు. కుమ్మరిగేరికి చెందిన కిరాణా వ్యాపారి రాంప్రసాద్, బుడ్డ తిమ్మప్పలపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

నాటుసారా, మట్కా చీటీలు స్వాధీనం

కోసిగి: మండల కేంద్రం కోసిగి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో నాటుసారా అమ్ముతూ, మట్కా చీటీలు రాస్తుండగా ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు కోసిగి ఎస్ఐ హనుమంత రెడ్డి తెలిపారు. బుధవారం కోసిగి పోలీస్ స్టేషన్‌లో నిందితులను అరెస్ట్ చూపుతూ వివరాలు వెల్లడించారు. కోసిగికు చెందిన కురువ లింగారెడ్డితో పాటు మరో ఇద్దరు వ్యక్తుల వద్ద నుంచి సారాను స్వాధీనం చేసుకుని 3 మాట్కా చీటీలు, రూ.3,100 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

అక్రమ మద్యం పట్టివేత

గోనెగండ్ల: చిన్న నేలటూర్ గ్రామంలో అక్రమంగా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక మద్యాన్ని అమ్ముతున్న సుంకులమ్మను అరెస్టు చేసినట్లు సీఐ విజయ భాస్కర్ తెలిపారు. గ్రామానికి చెందిన సుంకులమ్మ అలియాస్ బుడ్డక్క కొంత కాలంగా గ్రామంలో అక్రమంగా మద్యం అమ్ముతున్నట్లు బుధవారం పోలీసులకు సమాచారం అందడంతో ఆమె ఇంటికి వెళ్లి సోదాలు చేశామన్నారు. అక్కడ కర్ణాటకకు చెందిన 10 , ఆంధ్రకు చెందిన 24 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని ఆమెపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.